www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు - ఇసుక అక్రమ రవాణా వసూళ్ల మయంలో పట్టించుకోని అధికారులు



4

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 35 | బుధవారం | 18 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## సమగ్ర గోసంరక్షణకు శ్రీకారం

- రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం రూపకల్పన
- వివిధ రాష్ట్రాల పద్ధతుల అధ్యయనానికి త్రిసభ్య కమిటీ



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలో గోవులను సంరక్షించేందుకు సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందు కోసం ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ముగ్గురు కీలక అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న విశిష్ట స్థానాన్ని, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, గోసంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ పాలసీ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో..

## అధికారులు మార్గదర్శకాల్ని పాటించలేదు




తొలిఅడుగు, హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మునిసిపాలిటీ పరిధిలోని మంకాళ్‌లో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇళ్లకు సంబంధించి 2023 సెప్టెంబరు 2న ప్రకటించిన లబ్ధిదారుల జాబితాను, ఇళ్ల కేటాయింపును హైకోర్టు కొట్టివేసింది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని మలక్‌పేట్, చార్మినార్ తదితర ప్రాంతాలకు చెందిన వారికి ఇక్కడ ఇళ్లు కేటాయించడం చెల్లదని..

2లో..




## వరుస ఘటనలతో భయాందోళన


తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఎయిరిండియా విమానాల్లో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా, అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరాల్సిన మరో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఆ విమాన సర్వీసును రద్దు చేశారు. గత వారం ఇదే మార్గంలో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన మరువకముందే, మళ్ళీ అదే మార్గంలో వెళ్లే విమానానికి సాంకేతిక సమస్య తలెత్తడం

2లో..

- కాని బీసీ రిజర్వేషన్ల విషయాన్ని ప్రభుత్వం తేల్చితే షెడ్యూల్
- రిజర్వేషన్లు అనంతరం రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్న నాయకులు
- పంచాయతీ ఎన్నికలకు వారంలో షెడ్యూల్ వస్తుందని చర్చ

## స్థానిక ఎన్నికలపై ఒక్కసారిగా సందడి!






బీసీలకు కాంగ్రెస్ పార్టీ నుంచి 42శాతం సీట్లు కేటాయిస్తామని,జనరల్ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యం పెంచుతామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.ఈ విషయంపై క్షేత్రస్థాయి నాయకుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో రాజకీయవర్గాల్లో ఒక్కసారిగా సందడి మొదలైంది.బీసీ రిజర్వేషన్ల విషయాన్ని ప్రభుత్వం తేల్చితే షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం ఏ సమయంలోనైనా షెడ్యూల్ విడుదలచేసే అవకాశం ఉండటంతో అధికారులు సైతం సిద్ధంగా ఉన్నారు. గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు పాలకవర్గాల గడువు ముగిశాక సకాలంలో ఎన్నికలు నిర్వహించలేక పోవడంతో ప్రస్తుతం అవన్నీ ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగుతున్నాయి.పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు, వాటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం జతచేయాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో పల్లెలు, పట్టణాల్లో ఎక్కడి పనులక్కడే నిలిచిపోవడంతోపాటు పాలన గాడితప్పిం

2లో..

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సన్నిహితుడిని

## చంపేశాం



టెహ్రాన్‌లోని కమాండ్ సెంటర్‌పై నిన్న రాత్రి ఇజ్రాయెల్ మెరుపు దాడి

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: టెహ్రాన్‌లో తమ సైన్యం మెరుపుదాడి చేసి ఇరాన్‌కు చెందిన అత్యున్నత సైనిక కమాండర్ అలీ షాద్మానీని హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం తాజాగా ప్రకటించింది. షాద్మానీ, ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీకి

2లో..



## జాక్‌పాట్ కొట్టిన భారత్

తొలిఅడుగు, న్యూఢిల్లీ : అండమాన్ అండ్ నికోబార్ సముద్రంలో గయానా తరహా చమురు నిక్షేపాలను ఉన్నాయని భారత్ కనుగొంది. సుమారు 184,440 కోట్ల లీటర్ల ముడి చమురు నిల్వలు ఉండవచ్చని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెల్లడించారు. దీని కోసం ప్రభుత్వ రంగ సంస్థలైన ఆయిల్ ఇండియా, ఓఎన్జీసీ అక్కడ చమురు, సహజవాయువు కోసం ఆ సముద్రంలో

2 లో..



తండ్రిపై కుమార్తె

## రోకలి బండతో దాడి

తొలిఅడుగు, హైదరాబాద్ : రక్త సంబంధాలు రోజు రోజుకు కనుమరుగైపోతున్నాయి. ఆస్తులు, ఇంట్లో గొడవలు ఇలా రకరకాల కారణాలతో ఆయా కుటుంబసభ్యులు రక్తసంబంధాలనే మరిచిపోతున్నారు. దాడులు చేసుకుంటూ హత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా కన్నతండ్రిని కుమార్తె రోకలి బండతో కొట్టి చంపిన విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం, ధర్మారం గ్రామంలో చోటు చేసుకుంది. వ్యసనాలకు బానిసైన తండ్రి పుల్లెపు నర్సయ్య (54)తో కుమార్తె వర్షిత గొడవ పడింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఘర్షణ పెరిగి పెద్దదయింది. దీంతో ఆవేశంలో కుమార్తె కన్న తండ్రిపై రోకలి బండతో దాడి చేసి కొట్టింది. ఈ

2 లో..

పట్టణ రోడ్లకు దీటుగా

## పల్లెరోడ్లు



2లో..

తొలిఅడుగు, హైదరాబాద్ : పట్టణ రోడ్లకు దీటుగా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా.. హ్యామ్(హైబ్రిడ్ యాన్యుటీ మోడల్)విధానంలో పల్లెరోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో సంబంధిత అధికారులతో మంత్రి మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హ్యామ్ విధానంలో గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణానికి ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించిందని, ఈ ప్రాజెక్టుకు



తెలంగాణకు ఐదు రోజుల

## వర్ష సూచన

తొలిఅడుగు, హైదరాబాద్ : నైరుతి బంగ్లాదేశ్, దాన్ని ఆనుకొని ఉన్న పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీరప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రానున్న మరో ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ అల్పపీడనం కారణంతో రాష్ట్రంలోని పలు జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలతో పాటు గంటలకు 30 నుంచి 40 కిలో మీటలర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు

2లో..

గుజరాత్ గిఫ్ట్ సిటీలో సైప్రస్

## స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు




తొలిఅడుగు, డెస్క్ : గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో సైప్రస్ స్టాక్‌ఎక్స్ఛేంజ్ ఏర్పాటు అవుతోంది. ఈ మేరకు మన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు, టర్కీ ఎక్స్ఛేంజ్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. సైప్రస్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, ఈ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. సైప్రస్‌లో జరిగిన బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈ అంశం

2 లో..

# వరుస ఘటనలతో భయాందోళన

మొదటిపేజీ తరువాయి

గమనార్హం. ఈ మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరాల్సిన ఎయిరిండియాకు చెందిన ఏఐ-159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానంలో సాంకేతిక సమస్య ఉన్నట్లు అధికారులు గుర్తించారు. విమానం గాల్లోకి ఎగరడానికి ముందు నిర్వహించిన సాధారణ తనిఖీల్లో ఈ లోపం వెలుగుచూసింది. దీంతో ప్రయాణికుల భద్రత దృష్ట్యా విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. ఈ నెల జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కుప్పకూలి దగ్ధమైన విషయం తెలిసిందే. ఆ ఘోర దుర్ఘటనలో ఒక్కరు మినహా విమానంలో ప్రయాణిస్తున్న వారంతా మృతి చెందారు. ఈ విమానం డాక్టర్స్ హాస్టల్‌పై కూలడంతో మరికొంతమంది ఇతరులు మృతి చెందారు. ఈ విషాద ఘటన అనంతరం, ఎయిరిండియా ఏఐ-171 ఫ్లైట్ నంబర్‌ను నిలిపివేసి, దాని స్థానంలో ఏఐ-159 నంబరుతో సర్వీసులను నడపాలని నిర్ణయించింది. కాగా, ఆ ప్రమాదం తర్వాత లండన్‌కు షెడ్యూల్ చేయబడిన తొలి విమానం ఇదే కావడం, ఇప్పుడు అదే సిరీస్ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడం ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సన్నిహితుడిని చంపేశాం

మొదటిపేజీ తరువాయి

అత్యంత సన్నిహితుడని పేర్కొంది. ఈ ఘటనపై ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. "సోమవారం రాత్రి అకస్మాత్తుగా లభించిన అవకాశంతో ఇజ్రాయెల్ వైమానిక దళం టెహ్రాన్ నగరంలోని ఒక కమాండ్ సెంటర్‌పై దాడి చేసింది. ఈ దాడిలో అత్యంత సీనియర్ మిలిటరీ కమాండర్, ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీకి అత్యంత సన్నిహితుడైన అలీ షాద్మానీ హతమయ్యారు" అని తెలిపింది. అలీ షాద్మానీ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) మరియు ఇరాన్ సాయుధ దళాలు రెండింటికీ కమాండర్‌గా వ్యవహరించారని కూడా ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. ఈ దాడి ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉందని అంతర్జాతీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇజ్రాయెల్ ప్రకటనపై ఇరాన్ నుంచి అధికారికంగా స్పందన రావాల్సి ఉంది.

# జాక్‌పాట్ కొట్టిన భారత్

మొదటిపేజీ తరువాయి



త వ్య సా లు జరుపుతున్నాయి. గయానాలో కనుగోన్నంత పెద్ద మొత్తంలోనే.. అండ మాన్ ప్రాంతంలో కూడా చమురు నిక్షేపాలు ఉన్నాయ ని.. అవి భారతదేశ ఆర్థిక వ్యవస్థను 3.7 ట్రిలియన్ల డాలర్ల నుంచి 20 ట్రిలియన్ల డాలర్ల వరకు విస్తరించడంలో సహాయపడుతాయని హర్దీప్ సింగ్ తెలిపారు. కానీ అక్కడ చమురు నిల్వలను వెలికి తీయడం.. భారీ ఖర్చుతో కూడుకున్న పని అని ఆయన అన్నారు. ఒక్కో బావి తవ్వడానికి దాదాపు రూ.850 కోట్లు ఖర్చవుతుందని.. గయానాలో కూడా కొత్త చమురు నిక్షేపాల కోసం 44 బావులు తవ్వాల్సి వచ్చిందని.. దానికోసం అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించారన్నారు హర్దీప్ సింగ్. అక్కడ ఒక్కో బావికి 10 కోట్ల డాలర్ల వరకు ఖర్చు చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో ఓఎన్‌జీసీ చమురు, గ్యాస్ నిక్షేపాల కోసం రూ.37,000 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో ఎక్కువ భాగం అండమాన్, నికోబార్ సముద్ర జలాల్లో బావుల తవ్వకానికి ఉపయోగించారు. అండమాన్ సముద్రంలో దాదాపు రెండు లక్షల కోట్ల లీటర్ల చమురు నిక్షేపాలు ఉన్నాయని అంచనా వేస్తోంది కేంద్రం. ఇది సుమారు 1,160 కోట్ల బ్యారెళ్లకు సమానం. గయానాలో కూడా ఇంతే మొత్తంలో చమురు నిక్షేపాలను వెలికి తీశారు. అక్కడ హెస్ కార్పొరేషన్, చైనాకు చెందిన సీఎన్‌ఓసీ కంపెనీలు ఈ నిక్షేపాలను కనుగొన్నాయి. దీంతో గయానా ప్రపంచంలోనే 17వ అతిపెద్ద చమురు నిక్షేపాలు కలిగిన దేశంగా అవతరించింది.


# గుజరాత్ గిఫ్ట్ సిటీలో సైప్రస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు



మొదటిపేజీ తరువాయి

సిటీ ఒక అంతర్జాతీయ ఆర్థిక కేంద్రంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు దేశాల ఆర్థిక సంబంధాలు బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారత్-సైప్రస్ మధ్య ఆర్థిక రంగంతోపాటు, పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపొందాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. భారత్-సైప్రస్-గ్రీస్ కలిసి వ్యాపార, పెట్టుబడుల కౌన్సిల్ ఏర్పాటు చేయడాన్ని ఆయన స్వాగతిస్తుంచారు. గిఫ్ట్ సిటీలో సైప్రస్ స్టాక్‌ఎక్స్ఛేంజ్ ఏర్పాటు కోసం ఒప్పందం చేసుకోవడానికి సహకరించిన ప్రధాని మోదీకి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ %జజుూ% ఆశిష్ చౌహాన్ ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై ఒక్కసారిగా సందడి!



మొదటిపేజీ తరువాయి

ది.రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో దాన్ని తక్షణం అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంఘాలు, ప్రతిపక్ష బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. దీంతో ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. వార్డు మొదలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం వరకు ఏ స్థానం, ఏ కేటగిరీకి కేటాయిస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం అధికారిక రిజర్వేషన్లు 50శాతానికి మించి ఉండడానికి ఆస్కారం లేకపోవడంతో, తాజా కులగణన నివేదిక ప్రకారం రిజర్వేషన్ల అమలులో భాగంగా బీసీలకు తమ పార్టీ నుంచి 42శాతం సీట్లు కేటాయిస్తామని, జనరల్ స్థానాల్లో బీసీలకు ప్రాధాన్యం పెంచుతామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ విషయంపై క్షేత్రస్థాయి నాయకుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.ఎప్పుడైనా షెడ్యూల్ వచ్చే అంచనాలో అధికార యంత్రాంగం,పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న సంకేతాలతో అధికార యంత్రంగం,పోటీ చేయాలనుకునే ఆశావహులు అప్రమత్తమయ్యారు .ముందుగా ఏ ఎన్నికలు నిర్వహించినా, ఫలితాలు ప్రకటించకుండా కోడ్ కొనసాగిస్తూ, ఎన్నికలు ముగించాలని, గ్రామాల్లో ఘర్షణలకు ఆస్కారం లేకుండా చూడడంతో పాటు, పాలనాపర ఇబ్బందులను అధిగమించవచ్చనేది ప్రభుత్వ ఉన్నత స్థాయి వర్గాల ఆలోచనగా అధికారులు చెబుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఆశావహుల ఎదురుచూపులు స్థానిక సంస్థలకు 2019లో జరిగిన ఎన్నికల్లో ఎస్టీలకు 7శాతం, ఎస్సీలకు 15శాతం, బీసీలకు 25శాతం, మహిళలకు అన్ని కేటగిరీల్లో 50శాతం రిజర్వేషన్లు కేటాయించారు. జడ్పీటీసీ స్థానాలకు, ఎంపీపీ పదవులకు పంచాయతీరాజ్ కమిషనర్ స్థాయిలో జిల్లాల వారీగా కోటాను ఖరారు చేస్తే, జిల్లాల్లో కలెక్టర్ల నేతృత్వంలో ఆ కోటా ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు అనుగుణంగా సీట్లను కేటాయించారు. ఎంపీటీసీ స్థానాలకు, సర్పంచ్ పదవులకు కలెక్టర్ల స్థాయిలో మండలాల వారీగా కోటా ఖరారు చేసి, ఆర్డీవోల నేతృత్వంలో ఆయా మండలాల్లో సీట్లను కేటాయించారు. ఈసారి రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి తుది నిర్ణయం తీసుకున్నా మొత్తం రిజర్వేషన్ల కోటా 50శాతానికి మించకుండా నిబంధనలు రూపొందిస్తారని, ఆమేరకు కోటా ఖరారు, సీట్ల కేటాయింపు గతం మాదిరిగానే చేపడతారా? లేక కోటా ఖరారు, కేటాయింపులపై మార్పులు, చేర్పులు తీసుకుంటారా? అనే విషయం తేలాల్సి ఉంది. ఈ వారంలోనే అన్ని అంశాలపై స్పష్టత వస్తుందని, వారంలోపే రిజర్వేషన్లపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ, అధికారవర్గాల్లో చర్చ సాగుతోంది. ఇప్పటికే గ్రామాల్లో,మండలాల్లో సర్పంచులుగా,ఎంపీటీసీ సభ్యులుగా, జడ్పీటీసీ, ఎంపీపీ పదవులపై ఆశలు పెంచుకున్న స్థానిక నాయకులు రిజర్వేషన్లు వారికి అనుకూలంగా వస్తే కదనరంగంలోకి దూకేందుకు అన్నిరకాలుగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# తండ్రిపై కుమార్తె రోకలి బండతో దాడి



మొదటిపేజీ తరువాయి

గాయపడిన నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న నవీపేట్ ఎస్ఐ వినయ్ గ్రామానికి చేరుకొని ఈ సంఘటనపై విచారణ చేపట్టారు. నిందితురాలిని అదుపులోకి తీసుకుని..దీంతో ఆవేశంలో కుమార్తె కన్న తండ్రిపై రోకలి బండతో దాడి చేసి కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సమగ్ర గోసంరక్షణకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

గోసంరక్షణ అంశంపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరైన వసతి, స్థలం లేకపోవడం వంటి కారణాలతో గోవులు తరచూ మృత్యువాత పడుతుండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గోసంరక్షణ విధాన రూపకల్పన కోసం పశుసంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావులతో కూడిన కమిటీని నియమించారు. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లోని గోసంరక్షణ విధానాలను అధ్యయనం చేసి, మన రాష్ట్రానికి అనువైన సూచనలతో నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. తొలిదశలో భాగంగా రాష్ట్రంలోని నాలుగు కీలక ప్రాంతాల్లో అన్ని హంగులతో కూడిన ఆధునిక గోశాలలను నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర శివారులోని ఎనికేపల్లి, పశు విశ్వవిద్యాల యం సమీపంలో విశాలమైన ప్రాంగణాల్లో ఈ గోశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వేములవాడ సమీపంలో కనీసం వంద ఎకరాల విస్తీర్ణంలో గోశాల ఉండాలని ఆయన స్పష్టం చేశారు. భక్తులు మొక్కుబడిగా సమర్పించే కోడెలను కూడా ప్రత్యేక శ్రద్ధతో సంరక్షించాలని తెలిపారు. గోసంరక్షణ కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడబోదని సీఎం హామీ ఇచ్చారు.

# పట్టణ రోడ్లకు దీటుగా పల్లెరోడ్లు

మొదటిపేజీ తరువాయి

సంబంధించి మార్గదర్శకాలతో రెండు రోజుల్లో జీవో విడుదల చేస్తామన్నారు. ఈ విధానం ద్వారా రాష్ట్రంలో 18,472 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులను ఆధునీకీకరిస్తామని తెలిపారు. అదేవిధంగా ఎంపీడీవోల బదిలీల ఫైలు సీఎం వద్ద ఉందని, వారికి సంబంధించిన వాహనాల భత్యం ఫైల్ ఆర్థిక శాఖ వద్దకు చేరిందని, ఈ రెండు ఫైళ్లకు కొద్దిరోజుల్లో అనుమతి రానుందని మంత్రి సీతక్క వెల్లడించారు.

# తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన

మొదటిపేజీ తరువాయి

జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కాగా మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ తెలిపింది. వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశాలున్నాయని పేర్కొంది.

# అధికారులు మార్గదర్శకాల్ని పాటించలేదు

మొదటిపేజీ తరువాయి

అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు కేటాయించడం లేదని పేర్కొంటూ ఐనాల లక్ష్మమ్మ మరో 13 మంది మంకాళ్ గ్రామస్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్లు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన గ్రామానికి చెందిన వారన్నారు. భూసేకరణ ద్వారా 9.20ఎకరాలు స్థానిక పట్టాదారుల నుంచి సేకరించి, 2700 డబుల్ ఇళ్లు నిర్మించారని తెలిపారు. తాము ఇళ్ల కోసం ఎదురుచూస్తుండగా 2023 సెప్టెంబరు 2న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల జాబితా విడుదల చేశారని.. జీహెచ్‌ఎంసీ పరిధిలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చార్మినార్, చంద్రాయణగుట్ట తదితర ప్రాంతాలకు చెందిన వారికి ఇళ్లు కేటాయించారని వివరించారు. ఆ జాబితాను కొట్టేసి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకా రం అర్హత ఉన్న పిటిషనర్లు, స్థానికులకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తర ఫు న్యాయవాదులు వాది స్తూ.. అవి జీహెచ్‌ఎంసీ పరిధిలోని పేదల కోసం నిర్మించామని, అయినప్పటికీ స్థానిక కోటా కింద కూడా కొన్ని ఇళ్లు కేటాయించామని తెలిపారు.

లబ్ధిదారుల జాబితా నిబంధనల ప్రకారమే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ప్రభుత్వ జీవో 10 ప్రకా రం చూసినా రూరల్ జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలకు 50%, మైనారిటీలకు 7%, మిగిలినవి ఇతరులకు కేటాయించాలని, అలాగే అర్బన్ జిల్లాలకు ఎస్సీలకు 17%, ఎస్టీలకు 6, మైనారిటీలకు 12%, మిగతావి ఇతరులకు కేటాయించాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. 'ఒక నియోజకవర్గానికి కేటాయించిన ఇళ్లకు జిల్లా మంత్రి, ఎమ్మెల్యే 50:50 శాతం నిష్పత్తితో లబ్ధిదారులను ఎంపిక చేస్తారని జీవోలో ఉంది. సదరు లబ్ధిదారుల జాబితాలను స్థానిక తహసీల్దార్ లేదా జీహెచ్‌ఎంసీ అధికారులు తనిఖీ చేసి గ్రామసభ ఎదుట ఉంచాలి. సామాజిక, ఆర్థిక, కుల గణాంకాల ప్రకారం పరిశీలించి జిల్లా కలెక్టర్ లేదా జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు పంపాలి. 2015లో జీవో 12, 2020లో జీవో 3 ద్వారా డబుల్ ఇళ్లకు సంబంధించి అదనపు మార్గదర్శకాలు విడుదల చేశారు. వాటి ప్రకారం కూడా స్థానికులకు వెయ్యి యూనిట్లు లేదా 10% కేటాయించాలని ఉంది. ప్రస్తుత కేసులో 14 మంది పిటిషనర్లు మహేశ్వరం నియోజకవర్గం/మండల పరిధికి చెందిన వారు. ఆ నియోజకవర్గానికి 400 ఇళ్లు కేటాయించారు. జీవో 3 ప్రకారం చూ సినా 10% లేదా వెయ్యి యూనిట్లు కేటాయించాలి. 2023 సెప్టెంబరు 2న లబ్ధిదారుల జాబితా పరిశీలిస్తే ప్రభుత్వ అధికారులు మార్గదర్శకాలను పాటించలేదని స్పష్టమవుతోంది.

# ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు - ఇసుక అక్రమ రవాణా వసూళ్ల మయంలో పట్టించుకోని అధికారులు





**తొలి అడుగు, హుజురాబాద్, జూన్ 17 :** హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండల కేంద్రం లోని కొండపాక గ్రామంలో అక్రమంగా ఇష్టానుసారంగా ఇసుక తవ్వుతూ ప్రత్యేక్షంగా సహజ వనరుల విధ్వంసాన్ని సృష్టిస్తున్న పట్టనట్టు వ్యవహరిస్తున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ మరియు ఆ ఆ శాఖల అధికారులు మరి ఇసుక తవ్వకాలకు అధికారులు అనుమతులు ఇవ్వగా దానికి సంభంధం లేకుండా “ దొరికినంత దోచుకో “ అనే విధంగా ఇసుక తవ్వకాలు చేస్తున్న అక్రమార్కులు

ఇసుక తవ్వకాలకు అధికారులు ఇచ్చిన విస్తరణం ( స్థలం ) ఎంత , దాని వయో పరిమితి ఎంత లోతు ?

అక్రమార్కులకు అధికారులు ఇచ్చిన అనుమతి ఎన్ని లారీలకు , మరి అక్రమార్కులు ఎన్ని లారీలలో ఇసుకను రవాణా చేస్తున్నారు ?

లారీలలో కనీస వయో పరిమితి ఎన్ని ( టన్నులు ) , అక్రమార్కులు పరిధి మించి ఎన్ని టన్నులము రవాణా చేస్తున్నారు ?

రోడ్డు కు ఇరువైపులా కిలోమీటర్ల మేర వందల లారీలతో నిత్యం రోడ్డు ప్రమాదాలు , గ్రామంలో రోడ్లు ఖరాబు , మరి జిల్లా రవాణా శాఖ అధికారులు కూడా ఎందుకు స్పందించట్లేదు ?

అధికారులు వసూళ్ల మోజులో ఉంటే - వారి కళ్ళకు ఇదంతా ఎందుకు కనిపిస్తుందని వాపోతున్న పలు ప్రజా సంఘాల నాయకులూ మరియు సహజ వనరులను కోల్పోతున్న గ్రామాల ప్రజలు



మరి ఇసుక తవ్వకాలను నిర్వహిస్తున్న క్రాంట్రాక్టర్ వెనుక ఎంత పెద్ద లీడర్లు వున్నారో ఆనందుకే కలెక్టర్ సైతం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని జోరుగా ముచ్చట్లు....

వీణవంక మండలం లోని కొండపాక ప్రాంతంలో ప్రత్యేక్షంగా సహజ వనరుల విధ్వంసాన్ని సృష్టిస్తున్నారు . ఈ ప్రాంతం లో అధికారుల నిబంధనలు అమలు కావు మరియు అధికారుల నిర్లక్ష్యం తో అక్రమంగా ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వుతున్నారు ఇంతక ముందు ఆరోపణలు కూడా వున్నాయి . మానేరు నది పరివాహక ప్రాంతాలలో సాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను మాత్రం ఏ ఒక్క అధికారి పట్టనట్టు వ్యవహరించడం వెనుక ఎంత పెద్ద నాయకుల హస్తం ఉందొ అని జోరుగా చర్చించుకుంటున్న ప్రజలు . ఈ అక్రమ కార్యకలాపాలవల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయి .

ఇంకా ఎంత లోతుగ తవ్వుతారో ?

మానేరు నది పరివాహక ప్రాంతాలలో అటు పెద్దపల్లి జిల్లా నుంచి ఇటు కరీంనగర్ జిల్లా నుంచి నదికి ఇరు వైపులా మీటర్లమేర లోతు లోనుంచి ఇసుకను తవ్వడం వాళ్ళ జల వనరులు నాశనం అవ్వడమే కాకుండా పర్యావరణ వినాశనానికి గురికాక తప్పదు అని పలువురు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు . అసలు అధికారులు ఇచ్చిన అనుమతులను మించి మీటర్ల మేర ఇష్టారాజ్యంగా ఇసుక ను తవ్వుకుంటున్నారు . దీని వల్ల భూగర్భ జలాలు వెలికి తీస్తుండటం జలాధారుల ఏర్పాటు తో మానేరు నదికి సైతం ప్రమాదం పొంచి వుందాహాని విశ్లేషకులు తెల్పడం తో నది పరివాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు . అక్రమ త్రవ్వకాల పట్ల అధికారులు స్పందించక పోవడం పట్ల అధికారులపైనా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .

“ తెలంగాణ మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్ “ నిర్లక్ష్యం తోనే అక్రమార్కుల ఇసుక తవ్వకాలు కరీంనగర్ జిల్లా ఇసుక రిచ్ లపై జిల్లా స్థాయి సమన్వయ కమిటి నిర్ధేశించిన నిబంధనలను ఉల్లంఘించడం జరుగుతూనే వుంది . ముక్యంగా తెలంగాణ మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం తో నే ఇదంతా జరుగుతుంది . వీణవంక మండలంలో కొండపాక , మల్లారెడ్డిపల్లి , పోతిరెడ్డిపల్లి గ్రామాలలో ఇసుక రిచ్ లలో వయోపరిమితి లేకుండా హద్దులను ధాటి ఇసుక తవ్వకాలు జఋగుతున్నాయి , అధికారు లు నిర్లక్ష్యంతో ఇసుక రిచ్ లను పర్యవేక్షించక పోవడం వల్లనే ఇసుక మాఫియా అక్రమార్కులు ఇష్టారాజ్యంగా తవ్వకాలను నిర్వహిస్తున్నారు .

“ రోడ్డు రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం “ కరీంనగర్ జిల్లా రోడ్డు రవాణా అధికారులు ఏమాత్రం పట్టనట్టుగా వ్యవహరించడం పట్ల అధికారుల పైన పలు విమర్శలకు దరి తీస్తుంది . ఇసుక ను అక్రమంగా లారీలలో పరిమితిని మించి అధిక లోడ్ ల తో రవాణా చేస్తున్న రవాణా శాఖ అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరించడం పట్ల సామాన్య ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్థము చేస్తున్నారు , రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ హుజురాబాద్ లో నే ఉన్న అదేవిధంగా ఇసుక కరీంనగర్ తిమ్మపూర్ మీదుగానే లారీలు అధిక లోడ్ తో వెళ్తున్న ఏ ఒక్క లారీలను తనిఖీలు చేయకపోవడం తోనే అర్థం అవుతింది అధికారులు పనితనం అని పలువురు విమర్శిస్తూనే వున్నారు . మరియు ఈ ఇసుక లారీలవల్ల నిత్యం రోడ్ ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు మృత్యువాత పడుతూనే వున్నారు . రవాణా శాఖ అధికారులు లారీలకు పర్మిట్లు , ఫిట్నెస్ లు , ఇన్సిరెన్స్ లు లారీలను నడిపే డ్రైవర్ లకు హెవీ లైసెన్స్ లు ఉన్నాయా అసలు లారీల పరిమితి బరువు ఎంత వరకు లోడ్ తీసుకెళ్లాలి , మరి అక్రమార్కులు అధిక లోడ్ ఎంత వరకు తీసుకెళ్తున్నారు అని ఎన్నడన్న పట్టించుకోని తనిఖీలు నిర్వహించర అని ప్రజలు ప్రశ్నల వర్షం క్లూరిపిస్తున్నారు మరి దీనికి రవాణా శాఖ అధికారులు స్పందించి సమాధానం ఇచ్చేనా ?

“ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం “ ఇసుకను అక్రమార్కులు అక్రమంగా రవాణా చేస్తున్నారు , అయితే ఈ అక్రమ రవాణా చేస్తున్న లారీలను ఏస్సారె-స్పీ కెనాలు కట్టల మీదనుచి మరియు చెరువు కట్టల మీదను నుంచి అధిక లోడ్ల తో ఇసుక లారీలను రవాణా చేయడం వల్ల కట్టలు దెబ్బతింటున్నాయని మరి ఈ రవాణాను ఇరిగేషన్ అధికారులు ఎలా అనుమతులను కట్టలపైనుంచి అధిక లోడ్ తో వెళ్లే లారీలకు ఎలా అనుమతులను ఇచ్చిందో స్పష్టత లేదు , మరి అధికారులు అక్రమ రవాణా చేస్తున్న వాళ్ళమీద ఎందుకు చెర్యలు తీసుకోవట్లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు అంతే కాకుండా వీరికి కూడా “ మూడుపు ఎంత ముట్టిందో “ ముట్టనిదే పట్టనట్టు వుంటార అని ప్రజలు ముచ్చటిస్తున్నారు . మరి అధికారులు మారేనా ? ఎస్సారెస్పీ , చెరువుల కట్టల రక్షణకు తగిన చెర్యలు తీసుకునేనా ? ఇసుక రవాణా అక్రమార్కులపైనా మరియు సంభందిత శాఖల అధికారుల పై ప్రజలు తీవ్రంగా ఆగ్రహంతో వున్నారు . అస్సలు మానేరు నది పరివాహక ప్రాంత ప్రజలు అధికారులని అడుగుతున్న ప్రశ్నలు ?

అధికారు అనుమతులు ఇచ్చింది ఎంత , అక్రమార్కులు మీటర్ల మేర లోతు తవ్వుతున్నది ఎంత ?

ఇసుక రవాణా , అక్రమా తవ్వకాలకు భాద్యత ఎవ్వరిది ?

పర్యావరణ పరిరక్షణపైన ప్రభుత్వ విధి విధానాలు కేవలం నామమాత్రమేనా ?

మరి వివిధ శాఖల అధికారులు ఎందుకు స్పాందించట్లేదు ?

ఇవ్వని ప్రశ్నార్ధకంగా మిగిలే ప్రశ్నలేనా లేక అధికారులు మరి అక్రమార్కులపైనా చెర్యలు తీసుకునేనా వేచి చూస్తామని నది పరివాహక ప్రజలు పేర్కొంటున్నారు.


ధ్వంసమైన చెరువు కట్ట

# సంపాదకీయం

ఎదలకు ప్రజాధనం మాత్రం అందని ద్రాక్ష.

భారతదేశంలో వివిధ పథకాలు పంచవర్ష ప్రణాళికలు కింద చేస్తున్న ఖర్చులో కనీసం 10% కూడా మెజారిటీ ప్రజలకు సామాన్య పేద వర్గాలకు అందడం లేదని కొన్ని రాజకీయ పార్టీల ఆరోపణ అంచనా కూడా. 2014లో కేంద్రంలో అధికార మార్పిడి జరిగే నాటికి కేంద్ర ప్రభుత్వానికి అప్పు 50 లక్షల కోట్ల రూపాయలు ఉంటే 2024 నాటికి అంటే సుమారు 10 సంవత్సరాలలో ఆ అప్పు 150 లక్షల కోట్లకు చేరుకున్నది అంటే ప్రజా సంపదను ప్రజల కోసం తిరిగి తిరిగి ఖర్చు చేసినరని పూర్తిగా నమ్మడానికి వీలు లేదు. ఎందుకంటే మొండి బకాయిల పేరుతో ఈ దేశంలో మొత్తం పదేళ్లలో16లక్షల కోట్లు బ్యాంకులు రద్దు చేస్తే,బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలు సర్వీస్ రంగాలకు చెందినటువంటి సంస్థలకే 9,26,947కోట్లు కావడం ఆలోచించంతగినది.

రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక తన వార్షిక ప్రణాళికను పెద్ద మొత్తంలో పెంచుతూ పోయినప్పటికీ వివిధ శాఖలకు కేటాయించిన పద్దులను ఇతర రంగాలకు మళ్లించడం, ఖర్చు చేయకపోవడం జరుగుతున్నది. కానీ ఆకర్షణకు మాత్రం కోట్ల రూపాయలను అయా రంగాలకు కేటాయించినట్లు మనకు కనబడుతూ ఉంటే భారత ఆర్థిక వ్యవస్థ మేడిపండు చందంగా మారినదని, కేటాయింపులు అనేటువంటి నిజం కాదని, కేవలం ప్రచారానికి మాత్రమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకే ఇప్పటికీ 15 శాతానికి పైగా దారిద్రరేఖ దిగువన జీవిస్తున్నారంటే ఈ దేశంలో ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు%ఎ% డాక్టర్ అమర్త్యసేన్ భారత ఆర్థికవేత్త అభిప్రాయం ప్రకారం కనీస అవసరాలను తీర్చుకోగలిగిన మానవాభివృద్ధిని కూడా ఇంకా సాధించలేకపోయినామంటే కార్పొరేట్ల ఎగవేత, బడ్జెట్లో నిధుల కేటాయింపు కేటాయించిన వాటిని సరిగా ఖర్చు చేయడం తో పాటు పేద వర్గాలకు మాత్రం ఇప్పటికీ దేశ సంపద సరిగా వినియోగించబడకపోవడాన్ని గమనించవలసి ఉన్నది. ఎందుకంటే వేలు లక్షల్లో మాత్రమే తీసుకునే అప్పును సకాలంలో చెల్లించే ప్రయత్నం చేసినప్పటికీ కూలీలు కార్మికులు, రైతులు పొరపాటున సకాలంలో చెల్లించకుంటే అపరాధ రుసుము వసూలు చేస్తున్నట్లు లేకుంటే కుటుంబ పరువును బజారుకీడిస్తున్న సంఘటనలు గమనిస్తే దేశ సంపద ఎవరు అప్పనంగా భోంచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

వెయ్యేండ్ల ప్రణాళికతో పాటు 2%శీ%47 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పైన తమకు సంపూర్ణ అవగాహన ఉందని రాబోయే కొద్ది సంవత్సరాలలో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని ఒకవైపు, ఇటీవల 2025 మే మాసంలో కేంద్రం భారతదేశ%శీ% నాలుగవ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకున్నది అని చేసిన ప్రకటన ఒకవైపు సంతోషమే కానీ మరొకవైపు పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలకు పెద్ద మొత్తంలో దేశ సంపదను బ్యాంకులు ఈ రకంగా మొండి బకాయి పేరుతో రద్దు చేస్తే

ఆ లోటు భర్తీ అయ్యేది ఎలా? సంపన్న వర్గాలకే రుణమాఫీ చేస్తే అసమానతలు ఆర్థిక అంతరాలు మరింత పెరిగిపోయే ప్రమాదం లేదా? అలాంటప్పుడు పేదరిక నిర్మూలన సమానత్వ సాధన ఎలా సాధ్యమవుతుంది?

కేంద్ర ప్రభుత్వ ప్రకటనలోని సారాంశం:-


2025 మే మాసంలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటన మేరకు గత 10ఏళ్లలో ప్రభుత్వ బ్యాంకులు మొండి బకాయిల పేరుతో 16 లక్షల 35 వేల 379 కోట్లను రద్దు చేసినట్లు పార్లమెంట్లో ప్రకటించినట్లు తెలుస్తుంటే 29 కంపెనీలు సుమారు 61 వేల కోట్లను ఎగవేసినట్లు తెలుపడం ఆందోళనకరం. మొత్తం 16 లక్షల కోట్ల రూపాయల లో సగానికి పైగా బడా పారిశ్రామికవేత్తలు ఎగవేసినట్లు తెలుస్తున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు బ్యాంకులో బోర్డులు ఆమోదించిన మేరకు బ్యాంకులు నాలుగేళ్లు పూర్తి అయినటువంటి వాటిని నిరర్థక ఆస్తులుగా పరిగణించి బ్యాంకులు రద్దు చేస్తాయని అట్టి రుణాల తిరిగి వసూలుకు బ్యాంకులు వివిధ మార్గాలను అనుసరిస్తాయని అందులో సివిల్ కోర్టులో దావా వేయడం, రుణ రికవరీ ట్రిబ్యునల్ లో కేసులు వేయడం ప్రధానమైనవి అని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించడం జరిగింది. ఈ పద్ధతుల ద్వారా వెళ్లినప్పటికీ కూడా ఆ డబ్బులు రికవరీ అవుతాయని గ్యారెంటీ లేదని కూడా తెలియజేసిన ఆర్థిక మంత్రి ఈ రకంగా బ్యాంకులు రద్దు చేసిన అప్పుల వల్ల రుణ గ్రహీతలకు కూడా ఏమాత్రం ప్రయోజనం ఉండదని స్వయంగా ప్రకటించడం అంటే ఇది కొంత ఆలోచించవలసిన విషయమే. ఎందుకంటే కోటానుకోట్ల రూపాయలు అప్పులు రద్దయినాయంటే ఆ సంస్థలకు లాభమే కదా! .2018- 19 లో అత్యధికంగా 2,36,256 కోట్ల మొండి బకాయిలను మాఫీ చేసినట్లు తెలుస్తూ ఉంటే 2014- 15లో అత్యల్ప స్థాయిలో 58,786 కోట్లు రద్దు చేయడం జరిగింది. 2014- 15 నుండి 2023- 24 నాటికి గణించినప్పుడు సంవత్సరాల వారీగా రద్దు చేసిన బకాయిల మొత్తము కలుపుకుంటే 16 లక్షల 36,379 కోట్లు కాగా అందులో బడా పారిశ్రామికవేత్తలు సర్వీస్ రంగాలకు చెందిన వాళ్లే సగానికి పైగా ఉన్నారని ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన మొండి బకాయిలను తిరిగి వసూలు చేసి భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేదరికం అసమాన తలను రూపుమాపే క్రమములో ఉన్న అధికారాలు చట్టాలను వినియోగించి ప్రణాళిక రచన చేస్తే బాగుంటుంది. కానీ పన్నులు ఎగవేతదారుల ప్రత్యేక పట్టికను పార్లమెంటులో ప్రవేశపెట్టి ప్రపంచానికి చాటి చెప్పితే ప్రయోజనం ఏముంటుంది? పైగా పన్ను ఎగవేతదారులు లేదా మొండి బకాయిలు అనే పేరుతో బ్యాంకులు రద్దు చేసినటువంటి ఈ సొమ్ము వల్ల రుణగ్రహితులకు ఏ రకంగా ప్రయోజనం జరగదని ప్రకటించడాన్ని ఆర్థికవేత్తలు సామాజిక రాజకీయవేత్తలు పరిశీలించాల్సిన అవసరం కూడా ఉన్నది. ఎందుకంటే ప్రజా సంపద కొద్దిమంది చేతుల్లో ఉండడం రాజ్యాంగ రీత్యా ఎంత పెద్ద నేరమో (40%సంపద1%సంపన్నవర్గాల చేతిలో వుంది ) అదే స్థాయిలో దేశ సంపద కొంతమందికి మాత్రమే ధారాధత్తం చేయడం, ఆ నిధులను వినియోగించుకొని లబ్ధి పొందే క్రమంలో మొత్తానికే మాఫీ చేయడం అంటే అసమానతలు అంతరాలను మరీ పెంచి పోషించడమే అవుతుంది.ఇది నిజంగా కేంద్రమే చట్టబద్ధ నిర్ణయం తీసుకున్నట్లా? ఆలోచించాల్సినటువంటి అవసరం ఎంతగానో ఉన్నది. ఈ ప్రక్రియ ప్రస్తుత బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే లేదని గత ప్రభుత్వ హయాంలో కూడా కొనసాగినది అనే వాదనలు కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్నారు అలాంటప్పుడు ఎవరిహయాంలో అయినా ఆ రకమైన చర్యలకు పాల్పడిన ఏ ప్రభుత్వ బాధ్యుల పైన అయినా చర్య తీసుకునే విధంగా పార్లమెంటు కృషి చేయాలి. ఈ రకమైన చర్యలను సమన్వయ పరచడానికి భారత న్యాయవ్యవస్థ సర్వోన్నత న్యాయస్థానం ఇలాంటి అంశాలను సుమోటోగా స్వీకరించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి ప్రజాధనాన్ని కొద్దిమంది మాత్రమే కొల్లగొట్టకుండా చూడవలసినటువంటి అవసరం ఉన్నది.

## ఇల్లంతకుంట లో రైతునేస్తం కార్యక్రమం



తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 17 : రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ని 1031 రైతువేధికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమం- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం, ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం, రైతు భరోసా 2025 26 వానాకాలం సంబంధించిన డబ్బులను విడుదల చేయడం జరిగింది. దీనిని మన మండలంలోని బుజునూర్ ఇల్లంతకుంట సిర్సెడు రైతువేధికలలోని వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా వీక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ జిల్లా ఉద్యానవనాధికారి మండల పరిషత్ అధికారి పుల్లయ్య మరియు ఏవో సూర్యనారాయణ మరియు ఏఈవోలు సంపత్ రాకేష్ మమత ప్రవళిక పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రైతు బంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 17 : రైతుబంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు మాజీ ఎంపీటీసీ వాసలా రామస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు సాగు చేసిన అన్ని ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, పంటకు ఎకరాకు 6 వేలు చొప్పున సోమవారం రైతు నేస్తం కార్య క్రమంలో పాల్గొని రైతు బందు నిధులు విడుదల చేయడం పట్ల దన్యవాదాలు తెలుపుతున్నం అని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు, తనుగుల తాజా మాజీ ఎంపీటీసీ వాసలా రామస్వామి మాట్లాడారు.ప్రస్తుత పంట సాగు ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త రైతులకు ఈ బెట్టుబడి సహాయం ఎంతో లబ్ధి చేకూరుతుందని రామస్వామి అన్నారు. నిజానికి రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు.

## వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

తొలిఅడుగు, జూన్ 17 : వరంగల్ : జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ వరంగల్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ నీ కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ని కల్పించాలంటూ వరంగల్ జిల్లా డిఈఓ కి తెలియపరచగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున వరంగల్ జిల్లా డీఈఓ ఎం. జ్ఞానేశ్వర్ జర్నలిస్ట్స్ పిల్లలకి రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్జేయు (టీ ఎస్ జే యూ) నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



– వరంగల్ జిల్లా కలెక్టర్, డీఈఓ కు కృతజ్ఞతలు తెలియజేసిన టీఎస్ జేయూ


## రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు చిన్నల శ్రీకాంత్ , దేవునూరి వినయ్

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 17 : హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్ మాట్లాడుతూ వానాకాలం రైతు బరోసాని విడుదల చేసిన సర్కార్ ఒక్కరోజులోనే 2349.83 కోట్ల రూపాయల రైతు బరోసా 41.25 లక్షలమంది రైతులకు లబ్ధి ఎకరంలోపు రైతులకు రూ 812.6 కోట్లు విడుదల రెండు ఎకరాల వరకు రూ 1537.2 కోట్లు చెల్లింపు మొత్తంగ రెండు ఎకరాల లోపు ఉన్నటువంటి రైతులకు రైతు బరోసా విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్ ఎన్ ఎస్ యూ ఐ టౌన్ ప్రెసిడెంట్ బిసాడి వంశీ యూత్ నాయకులు గోలి వంశీ తదితరులు పాల్గొన్నారు.



## దళారులను నమ్మి మోసపోవద్దు - రెండో విడుత దళిత బంధు లబ్ధిదారులకు సూచన...

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 17 : జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలో గల దళితబందు లబ్దిదారులకు తెలియజేయునది ఏమనగా, మీయొక్క 2వ విడత దళిత బందు యూనిటికి సంబందించిన అప్లికేషన్స్ (7) రోజులలోగా మున్సిపల్ కార్యాలయము/వార్డు ఆఫీసర్ గార్లకు అప్పగించగలరు. ఇట్టి దానికి దళితబందు పాస్బుక్, ఆధార్ కార్డు, రేషన్కార్డు, కుల ధృవీకరణ పత్రము, మొదటి యూనిట్ బిల్స్, 2వ విడత కొటేషన్, ఫర్మ్ నోటరీ మరియు ట్రేడ్ లైసెన్స్ జతపరచి మున్సిపల్ కార్యాలయములో అప్పగించగలరు. కార్యాలయ సిబ్బంది గాని, కార్యాలయములో విధులు నిర్వహించే వారు కాని, మధ్యవర్తులు దళారులు డిమాండ్ చేసినచో ఆధారాలతో సహా %ూజదీ% వారికి గాని కమిషనర్ కి కాని నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. జమ్మికుంట మునిసిపల్ కమిషనర్ ఎం డి . అయాజ్ పత్రిక ప్రకటనలో తెలిపారు



మధ్యవర్తులను నమ్మవద్దు- కమిషనర్

తేది:17-06-2025.

ఇందుమూలముగా జమ్మికుంట మున్సిపాలిటి దళితబందు లబ్దిదారులకు తెలియజేయునది ఏమనగా, మీయొక్క 2వ విడత దళిత బందు యూనిట్కి సంబందించిన అప్లికేషన్స్ (7) రోజులలోగా మున్సిపల్ కార్యాలయము/వార్డు ఆఫీసర్ గార్లకు అప్పగించగలరు.

ఇట్టి దానికి దళితబందు పాస్‌బుక్, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రము, మొదటి యూనిట్ బిల్స్, 2వ విడత కొటేషన్, ఫర్మ్ నోటరీ మరియు ట్రేడ్ లైసెన్స్ జతపరచి మున్సిపల్ కార్యాలయములో అప్పగించగలరు. కార్యాలయ సిబ్బంది గాని, కార్యాలయములో విధులు నిర్వహించే వారు కాని, మధ్యవర్తులు డిమాండ్ చేసినచో ఆధారాలతో సహా ACB వారికి గాని కమిషనర్ గారికి కాని నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.

Sd/-
కమిషనర్
పురపాలక సంఘం, జమ్మికుంట



# బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




తొలి అడుగు, హుజురాబాద్, జూన్ 17 : పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్లనే సీజనల్ వ్యాధులకు స్వస్తి పలుకవచ్చునని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అమృత న్యూరో ఆస్పత్రి వైద్యులు మంగళవారం మడిపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రాజేందర్ కందికొండ మాట్లాడుతూ వ్యాధులు సోకిన తర్వాత వైద్యానికి వచ్చే కంటే వ్యాధుల నివారణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా వైద్య పరీక్షలు చేసుకోవడం వల్ల వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించడం వల్ల ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్లను నివారించవచ్చునని అన్నారు. ఒక మనిషి సగటున రోజుకు ఐదు గ్రాముల కంటే తక్కువ ఉప్పు తినాలని జాతీయ పోషకాహార సంస్థలు సూచిస్తున్న కూడా ప్రజలు పెడచెవిన పెడుతున్నారని రోజుకు 12 గ్రాముల కంటే ఉప్పు తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, గుండెపోటు, మూత్రపిండాల సమస్యలు అధికం అవుతున్నాయని ఆయన వాపోయారు. బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతం అయినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఆవిర్భవిస్తుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ ఆసియా అమృత న్యూరో హాస్పిటల్ మేనేజ్మెంట్ కిరణ్,%ూ=ూ% శ్రీకాంత్, స్టాఫ్. పూజ, సుప్రతిక, శ్రావణి, రాజు, అన్వేష్ మరియు మడిపల్లి గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమ నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యం



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 17 : ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించే విధులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి నిర్వహించే విధుల గురించి జిడిఆర్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ విధులు నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం జిడిఆర్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఈరోజు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను చూపించడం జరిగింది మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించే విధులు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాల గురించి, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి క్లుప్తంగా అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ రెగ్యులేషన్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ తదితర అంశాల గురించి వివరించడం జరిగింది. ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ గురించి ఉపయోగించే నూతన ఎక్విప్మెంట్ కెమెరాలు, బ్రీత్ ఎనలైజర్, స్పీడ్ లేజర్ గన్, బాటమ్ స్టిక్, రిఫ్లెక్టివ్ జాకెట్, కోన్స్, స్టెడ్ లైట్స్ ట్రాఫిక్ సిగ్నల్స్, తదితర అంశాల గురించి వివరించి అవి ఎలా పని చేస్తాయో ప్రాక్టికల్ గా విద్యార్థిని విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ రికార్డ్స్ జీడి, తదిత రికార్డ్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల భవిష్యత్తుకు నవోదయం ప్రగతి వెల్ఫేర్ సొసైటీ..


- ప్రతిభకు ప్రోత్సాహం..
- ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ అవార్డు కార్యక్రమం ఏర్పాటు..
- ప్రతిభ కలిగిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు..
- నిరుపేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సంకల్పం..
- విద్యార్థుల అభ్యాసన సమర్థ్యాల సాధనలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ముందడుగు..






తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 17 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతిభావంతులైన విద్యార్థులకు అధిక ప్రాధాన్యమిస్తూ రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రగతి వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ అవార్డులు కార్యక్రమం నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో 450 మార్కులు లేదా అంతకంటే ఎక్కువ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సుమారుగా 450 మంది విద్యార్థుల్లో అత్యధిక పాస్ మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులకు ప్రశంస పత్రాలు మరియు పుస్తకాలు మరియు బ్యాగులు అందజేశారు.. అలాగే 100% ఉత్తీర్ణత సాధించిన 70 మంది ఉపాధ్యాయులను గుర్తించి వారికి మెమొంటోలు సర్టిఫికెట్లు పుస్తకాలు అందించారు.. ముఖ్య అతిథులు సి జి ఐ సి ఎస్ ఆర్ టీం సేవా భారతి డాక్టర్స్ టీం చంద్రశేఖర్ అడ్వకేట్ శంకర్ కాశిరెడ్డి గూడ తొలి గ్రామ సర్పంచ్ దీన శంకర్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బోధనలో విద్యార్థుల సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రత్యేక చొ రవ చూపాలని సూచించారు.తదితర గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తొలమెట్టుగా ఉండాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళి ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీష్,కార్తీక్, శ్రీకాంత్,నవ్య, ప్రగతి,తులసి,శ్వేతా, లావణ్య, శృతి, తదితరులు పాల్గొన్నారు.

# చీటకోడూరు వాగుపై ప్రమాదకరంగా వంతెన





తొలిఅడుగు, జనగాం, జూన్ 17 : జనగామ మండలం చీటకోడూరులోని వాగుపై బ్రిడ్జి కూలిపోయి రెండేళ్లు గడుస్తున్నా పట్టించుకునేవారు లేరని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనగామ నుంచి 20 గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి అని, జనగామ నుంచి చౌడారంలోని మోడల్ స్కూల్కు ప్రతి రోజు మూడు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ప్రయాణం చేస్తారని చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి నూతన బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.


# ప్రవేట్ స్కూల్స్ ఫీజుల నియంత్రణ పై బీజేపీ జనగామ సిటీ జిఎస్ పెద్దోజు జగదీష్



తొలిఅడుగు, జనగాం, జూన్ 17 : జనగామ డి ఈ ఓ భోజన్ కి బిజెపి జనగామ సిటీ జిఎస్ పెద్దోజు జగదీష్ జనగామ పట్టణంలో ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేసి పిల్లల తల్లిదండ్రుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు సి బి ఎస్ సిలబస్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేసి సామాన్య ప్రజలు నడ్డి విరుస్తున్నారు. ఫీజుల పేరుతో తల్లిదండ్రుల ప్రాణాలతో చెలగాటాలాడే స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్య తీసుకోవాల్సిందిగా బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. పుస్తకాలపై అధిక రేటు పెట్టి ఎల్ కె జి నుండి 5000 నుండి 6000 వరకు వసూలు చేస్తూ సామాన్యులను ఇబ్బంది పాలు చేస్తున్నారు 25% పేద ప్రజలకు రాయితీ కల్పించాలని మౌలిక సదుపాయాలు కల్పించి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు. ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలు తమ స్కూల్ అభివృద్ధి పై దృష్టి పెట్టినతగా పిల్లల చదువు మీద దృష్టి పెట్టడం లేదని తెలిపారు వీటిని దృష్టిలో పెట్టుకొని డీఈవో తగిన చర్యలు తీసుకుని పిల్లలకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని బిజెపి పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓ బి సి నాయకులు గోధుమల అశోక్ రావడం జరిగింది.

# రాష్ట్ర ఫిషరిస్టు ఫెడరేషన్ చైర్మన్ కు మెట్టు సాయికుమార్ వినతి పత్రం

తొలిఅడుగు, సిద్దిపేట, జూన్ 17 : మెదక్ జిల్లా పాపన్నపేట్ మండల్ చికోడు గ్రామ గంగపుత్ర మహిళ సంఘం సభ్యులు సిద్దిపేట జిల్లా ఫిషరిస్టు ప్రధాన కార్యదర్శి వెంకటేష్ కలవడం జరిగింది గుండు వెంకటేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ఫిషరిస్టు మెట్టు సాయికుమార్ గారిని కలిసి సంఘం సొసైటీ మహిళ సొసైటీ ఏర్పాటు చేయగలరని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగపుత్ర మహిళలు గంగవ్వ సంగీత సాయమ్మ కేశమ్మ లక్ష్మి సంగమేష్ సంఘం అధ్యక్షుడు సాయిలు మొగులయ్య పోచయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# జనగామ అమ్మ ఫౌండేషన్ లో అన్నదానం





తొలిఅడుగు, జనగాం, జూన్ 17: మార్క యాదమ్మ లక్ష్మీనారాయణ గౌడ్ జ్ఞాపకార్థం కుమారులు మార్క ఉపేందర్ గౌడ్, మార్క నరసింహులు గౌడ్ జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా తమ తల్లిదండ్రులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మణికుమార్ ముఖ్య సలహాదారుడు భీమరాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మార్క యాదమ్మ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి ఒక్కరు గ్రామస్థాయి మండల స్థాయిలో భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి నల్ల వినోద్ కుమార్ బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ కు తలంబ్రాలు అందజేసిన రామకోటి సంస్థ

- భద్రాచల తలంబ్రాలు అందుకోవడం అదృష్టమన్న ఎస్పీ
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ: రామకోటి రామరాజు



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 17 : గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు పంపిణి చేస్తున్నారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ గారికి భద్రాచల ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి శేషవస్త్రాలు సంస్థ ప్రతినిధులు పూరి సురేష్ శెట్టి అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ భద్రాచల తలంబ్రాలు మాకు అందడం ఎంతో అదృష్టం అన్నారు. అక్కడ ఉన్న పోలీస్ శాఖ వారందరికీ తలంబ్రాలు అందజేశారు.

# మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు నెంబర్లు వేయాలి



తొలిఅడుగు, జనగాం, జూన్ 17 : జనగామ . జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని జనగామ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిపిఎం బృందం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మొదటిరోజు దీక్షలు జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి ప్రారంభించి మాట్లాడుతూ 2012 .13 సంవత్సరంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం జనగాం పట్టణంలోని నిరుపేదలకు 114 4 పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వడం జరిగింది. పేదలు అనేక ఇబ్బందులు పడి ఇంటి నిర్మాణం చేసుకున్నారు కానీ గత ప్రభుత్వంలోని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గాని పేదలకు అన్యాయం చేస్తూ వారి సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఇంటి నెంబరు వేయకపోవడంతో కనీస సౌకర్యాలు అయిన మంచినీళ్లు విద్యుత్తు రోడ్లు వేయకపోవడంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ నిర్మించిన ఇంట్లో ఉండలేక కిరాయిలు కట్టలేక పేదలు ఇబ్బందులు పడుతున్నారు అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కిరాయి ఉన్న ఇంటిలో ఎవరైనా కుటుంబ సభ్యులు చనిపోతే ఇంటి యజమానులు అక్కడ శవాన్ని వేయడం లేదు దీనితో కిరాయికున్న ప్రజలు అవమానానికి గురి అవుతున్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కనీస సౌకర్యాలు కల్పించి పేదల ను ఆదుకోవాలని జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ భూక్య చందు నాయక్ నాయకులు ముసుపట్ల జయ తేరాల అండాలు ఏనుగుల కమల గంగా కౌర్ గంగాధరి సురేష్ సిలివేరి ఉపేందర్ బాలస్వామి మంద అమల రాములు నీల సమ్మక్క స్వరూప దానమ్మ సుజాత సిద్ధమ్మ భారతమ్మ అమ్మి భీష్మ రాణి సర్వర్ బేగం ఇమాంబి తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డుల బహుకరణ





తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 17 : తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాలలకు జరిగిన అన్యాయాలపై మాల జాతి అభివృద్ధి విషయమై చర్చించడానికి రాష్ట్ర నాయకులు హైదరాబాద్ లోని అబిడ్స్ సూర్య లోక్ కాంప్లెక్స్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చెరుకు రామచందర్, సక్కి గంగాధర్, మందాల భాస్కర్, బీర రాజేశ్వర్, రావుల అంజన్న రావులు (ఓయు) హైదరాబాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గోపు మోహన్, ధోడ చంద్రకాంత్ , మర్రి కిరణ్ కుమార్ , పెద్దోళ్ల పోశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డులు బహుకరించినారు.

# ఇందిరమ్మ ఇల్లు ఎంపిక అంతా గోల్ మాల్

- ముఖ్యమంత్రి నుంచి సామాన్య కార్యకర్త వరకు పారదర్శికంగా అంటున్నారు
- ఇప్పటి వరకు ఒక్క పంచాయతీ కార్యదర్శి ఎంపిక జాబితా ఇవ్వలేదు
- ఎందుకు ఇంత రహస్యంగా ఉంచుతున్నారు

తొలిఅడుగు, మణుగూరు, జూన్ 17 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక మొత్తం మాయ ప్రపంచం. ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, సామాన్య కార్యకర్తల దాక చెప్పే మాట ఒకటే ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక అంతా పారదర్శికంగా కేవలం అర్హులైన పేద వారికే ఇస్తున్నాము అని, మణుగూరులోని ప్రతి పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక అంతా మాయ. ఇవ్వాళ ఉన్న పేర్లు రేపు ఉండవు? రోజురోజుకి జాబితా మారుతూనే ఉన్నాయి ఎందుకు ఇలా మార్తున్నాయి? ఇందిరమ్మ ఇళ్ల కమిటీ నచ్చిన వారు మాత్రమే ఉంటారు. వాళ్లకు అనుకూలంగా లేని వారికి జాబితాలో పేరు ఉండదు. అస్సలు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏ అర్హత ఉంది. ఒక ఏజెన్సీ ప్రాతంలో పీసా చట్టం గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి. ఈ కమిటీలకు ఎం సంబంధం? ఏజెన్సీ లో కమిటీలు వేసినప్పుడే ఇది ప్రజాపాలన కాదు ఈ కమిటీలలో పార్యదర్శికత లేదు అని అర్థం అవుతుంది.ప్రజాపాలనలో ఈ దాగుదమూతలు ఎందుకు? గ్రామాలలో అర్హులకు పట్టా పంపిణీ అని, ఇందిరమ్మ ఇళ్ల పనుల ప్రారంభం చేస్తున్నారు కానీ అర్హుల జాబితా మాత్రం ఎవ్వరు. పంచాయతీ కార్యాలయం లో ఇవ్వరు. ఎంపీడీఓ కార్యాలయంలో ఇవ్వరు. అర్హుల జాబితా ఇవ్వడానికి ఎందుకు అంత భయ్యం? దీనిలో రహస్యం ఏంటి? దీనికి ప్రజాపాలన అని అనడం ఎందుకు? ప్రతి గ్రామంలో ప్రజలు అందరు ఇందిరమ్మ ఇళ్ల జాబితా విషయంలో అసహనంతో ఉన్నారు. దీనికి కారణం కమిటీ సభ్యులు ఇష్టారాజ్యం గా వ్యవహరించడమే అని మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర అసహనం వ్యక్తం చేశారు.



# విజయ్ సేతుపతి జోడిగా ఆ క్రేజీ బ్యూటీ..



తొలిఅడుగు, దక్షిణాది చిత్రపరిశ్రమలోని అగ్ర హీరోలలో విజయ్ సేతుపతి ఒకరు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినీరంగంలోకి అడుగుపెట్టి మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించారు. హీరోయిజం, మాస్ యాక్షన్ ఉండే చిత్రాలు కాకుండా కంటెంట్ ప్రధానంగా ఉండే విభిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. విజయ్ సేతుపతి సినిమాలకు బాక్సాఫీస్ వద్ద స్పెషల్ క్రేజ్ ఉంటుంది. ఇప్పటివరకు వరుస హిట్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఈహీరో.. అటు విలన్ పాత్రలతోనూ ఇరగదీస్తున్నాడు. ఇప్పటికే ఉప్పెన సినిమాలో రాయనం పాత్రతో తెలుగువారికి దగ్గరయ్యారు. ఇక షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో నార్త్ లోనూ ఫేమస్ అయ్యారు. ఇక ఇప్పుడు డేరింగ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ చేయనున్నారు. ఇదివరకు ఈ మూవీ గురించి అఫీషియల్ ప్రకటన వచ్చింది. దీంతో నిత్యం ఈ మూవీ గురించి ఏదోక న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ టబు కీలకపాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఆ తర్వాత విజయ్ సేతుపతి జోడిగా చాలా మంది హీరోయిన్స్ పేర్లు తెరపైకి వచ్చాయి. బాలీవుడ్ బ్యూటీ రాధిక ఆప్టే నుంచి టాలీవుడ్ హీరోయిన్ నివేదా థామస్ వరకు ప్రతి ఒక్కరి పేర్లు వినిపించాయి. తాజాగా ఈ మూవీలో కనిపించే హీరోయిన్ గురించి అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాలో కేరళ కుట్టి సంయుక్త మీనన్ జాయిన్ అయినట్లు తెలుపుతూ ట్విట్టర్ ఖాతాలో ఆ బ్యూటీ ఫోటో షేర్ చేశారు. "ఆమె నడకలో హుందాతనం%@% కళ్లల్లో ఆగ్రహం" అంటూ సంయుక్తకు స్వాగతం పలికారు. ఈ సినిమాకు బెగ్గర్ అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. అలాగే భిక్షాందేహి అనే టైటిల్ పేరు సైతం వినిపిస్తుంది. కానీ వీటిపై ఇప్పటివరకు స్పష్టత రాలేదు. దీనిపై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కొన్నాళ్లుగా సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్నారు పూరి జగన్నాథ్. లైగర్, డబుల్ ఇస్మార్ట్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా ఇప్పుడు విజయ్ సేతుపతితో చేయబోయే ప్రాజెక్ట్ పై మరింత ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ సరసన స్వయంభు చిత్రంలో నటిస్తుంది సంయుక్త.

# ప్యారడైజ్ లక్ష్యానికి అనుకోని బ్రేకులు

తొలిఅడుగు,న్యాచురల్ స్టార్ నాని కెరీర్ లోనే అతి పెద్ద ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ది ప్యారడైజ్ ముందు లాక్ చేసుకున్న విడుదల తేదీ మార్చ్ 26. ఒక రోజు గ్యాప్ తో రామ్ చరణ్ పెద్ది వస్తున్నా సరే వెనక్కు తగ్గకూడదని తొలుత నిర్ణయించుకున్నారు. కానీ తాజా పరిణామాలు ప్యారడైజ్ కు బ్రేక్స్ లా మారుతున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ జరిగినప్పటికీ ఇంకొందరు కీలక ఆర్టిస్టుల డేట్లు అందుబాటులో లేకపోవడంతో పాటు సెట్ వర్క్ మరింత మెరుగు పరచాలనే ఉద్దేశంతో చిన్నవిరామం ఇచ్చారని, తిరిగి జూలై లేదా ఆగస్ట్ లో పునఃప్రారంభమవుతుందని అంతర్గత సమాచారం.ఒకవేళ ఇది నిజమైతే ప్యారడైజ్ మార్చ్ లో రావడం కష్టం. వేసవికి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల వేగంగా తీయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పరిస్థితులు దానికి సహకరించడం లేదని వినికిడి. నాని కూడా ఎలాంటి కమిట్ మెంట్స్ లేకుండా పూర్తిగా దీనికే అంకితమవుతున్నాడు. బయట ప్రచారం జరుగుతున్నట్టు ఇంకా ఓటిటి డీల్ కాలేదని తెలిసింది. నెట్ ఫ్లిక్స్ రెడీగా ఉన్నా రేట్ విషయంలో కంక్లూజన్ కు రాలేదని అంటున్నారు. చాలా ముఖ్యమైన పాత్రకు మోహన్ బాబుని తీసుకున్నారనే వార్త కూడా అధికారిక ధృవీకరణ దక్కించుకోలేదు. నెలల తరబడి ఇది గాసిప్ గానే ఫిలిం నగర్ వర్గాల్లో తిరుగుతోంది. ఒకరకంగా చెప్పాలంటే భారీ పొటెన్షియల్ ఉన్న పెద్ది, ది ప్యారడైజ్ లు క్లాష్ లేకుండా సోలోగా రావడమే మంచిది. ఒకపక్క పెద్దిని దర్శకుడు బుచ్చిబాబు పరుగులు పెట్టిస్తున్నారు. ఇంకా చాలా టైం ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లకు ఎక్కువ సమయం దొరికేలా చూసుకుంటున్నారు. హైప్ పరంగా చూస్తే దీని మీద విపరీతమైన బజ్ వచ్చేసింది.




# ఈ సినిమాకు వెబ్ సిరీస్ ఎందుకు?

తొలిఅడుగు,: ఎంత పెద్ద బడ్జెట్ తో తీసినా ఎంత క్రేజీ క్యాస్టింగ్ ఉన్నా కంటెంట్ బాలేకపోతే ప్రేక్షకులు నిర్మొహమాటంగా మొదటి షోకే తిరస్కరించే రోజులివి. తెరవెనుక 24 క్రాఫ్ట్స్ ఎంత కష్టపడ్డారనేది ఆడియన్స్ కి అనవసరం. తన టికెట్ డబ్బుకు, సమయానికి న్యాయం చేశారా లేదా అనేది మాత్రమే చూసుకుంటాడు. ఉద్దేశపూర్వకంగా ఏదైనా సినిమాని చంపడం సోషల్ మీడియా జమానాలో అయ్యే పని కాదు. కానీ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ మాత్రం ఈ వాస్తవాన్ని అంగీకరించేందుకు ఇష్టపడటం లేదు. సూర్యతో తీసిన రెట్రో మంచి చిత్రమని, థియేటర్లకు వెళ్ళినప్పుడు ఆడియన్స్ తనకు చెప్పారని మళ్ళీ అదే క్యాసెట్ వినిపిస్తున్నారు.రెట్రోని 40 నుంచి 50 నిమిషాల వరకు ఒక్కో ఎపిసోడ్ కి నిడివి పెట్టి వెబ్ సిరీస్ లా రిలీజ్ చేసే ఆలోచన ఉందని, కానీ నెట్ ఫ్లిక్స్ నుంచి అంత సానుకూల స్పందన రాలేదని చెప్పుకొచ్చారు. కొందరు ఉద్దేశపూర్వకంగా డబ్బులు ఖర్చు పెట్టి సినిమాలను నెగటివ్ చేస్తున్నారని, అలాంటి వాళ్లకు రెట్రో బలైపోయిందని అన్నారు. అసలు ఎవరి ప్రభావం లేని సామాన్య ప్రేక్షకులు, అభిమానులకు సైతం రెట్రో నచ్చలేదు. కలెక్షన్లలోనూ అది బయట పడింది. నిజంగా కథలో దమ్ముంటే ఎవరూ ఎవరిని ఆపలేరని చాలా సినిమాలు ఋజువు చేశాయి. కానీ కార్తీక్ సుబ్బరాజ్ ఇవన్నీ ఒప్పుకోవడానికి ససేమిరా అంటున్నారు. ఇప్పుడు చేసిన పొరపాట్లు ఏవో గుర్తిస్తే భవిష్యత్తు అవి రిపీట్ కాకుండా చూసుకోవచ్చు. అలా కాకుండా నేనో క్లాసిక్ తీశాను, కావాలని చంపేశారు అంటే ఎవరూ సానుభూతి చూపరు. కంగువ టైంలోనూ సూర్య భార్య జ్యోతిక ఇదే తరహాలో బాగున్న సినిమాని కిల్ చేశారని, ఎంత కష్టపడి తీశారో మీకు తెలుసా అంటూ సీరియస్ గానే నిలదీశారు.



# 'కృష్ణ' విలన్ ఎలా చనిపోయాడంటే..?

తొలిఅడుగు, ముకుల్ దేవ్.. అటు హిందీలో, ఇటు తెలుగులో బాగా పాపులర్ అయిన విలన్. తెలుగులో పదుల సంఖ్యలో సినిమాలు చేసిన రాహుల్ దేవ్ తమ్ముడే ఈ ముకుల్ దేవ్. అన్న వారసత్వాన్ని కొనసాగిస్తూ నటుడిగా మంచి గుర్తింపే సంపాదించాడు. తెలుగులో 'కృష్ణ'తో పాటు అదుర్స్, సిద్ధం, నిప్పు, భాయ్ లాంటి చిత్రాల్లో నటించిన ముకుల్.. తర్వాత కనిపించకుండా పోయాడు. ఇటీవలే అతడి మరణవార్త విని అందరూ షాకయ్యారు. ముకుల్ అనారోగ్యంతో చనిపోయాడన్నారు కానీ.. అతడికి ఏమైందన్నది వెల్లడి కాలేదు. ఐతే తన తమ్ముడి మరణం గురించి బాలీవుడ్లో రకరకాల ఊహాగానాలు చెలరేగుతున్న నేపథ్యంలో రాహుల్ దేవ్ ఒక ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చాడు. తల్లిదండ్రుల మరణం, భార్యతో విడాకుల నేపథ్యంలో అతను మానసికంగా దెబ్బ తిన్నాడని.. దీంతో పాటు ఆహార అలవాట్లు మారిపోయాయని.. ఫలితంగానే అతను ప్రాణాలు విడిచాడని అతను స్పష్టతనిచ్చాడు. ముకుల్ మరణం గురించి ఊహాగానాలు కట్టిపెట్టాలని అతను కోరాడు. "ముకుల్ చనిపోవడం గురించి రకరకాలుగా మాట్లాడుతున్నారు. అవేవీ నిజం కాదు. అతను ఫిట్‌గా లేడని అంటున్నారు. కానీ హాఫ్ మారథాన్‌లో పరుగెత్తే స్థాయి ఫిట్‌నెస్ అతడిది. తల్లిదండ్రుల మరణం తర్వాత అతణ్ని ఒంటరితనం వేధించింది. భార్య నుంచి విడిపోయాడు. అవి అతణ్ని కుంగదీశాయి. ముకుల్‌ను దగ్గరుండి పట్టించుకునేవారు కరువయ్యారు. ఎక్కువ సమయం ఒంటరిగా ఉండేదుకే ఇష్టపడేవాడు. తనకు సినిమా అవకాశాలు వచ్చినా అతను ఒప్పుకోలేదు. సరిగా తినేవాడు కాదు. ముకుల్ వారం రోజుల పాటు ఐసీయూలో ఉన్నాడు.

